# Comprehensive Understanding of the Tourism Sector

# Successful Field Trip by Government College Arts Students

## Exploring Tourism Potential in Konaseema Region

Under the Tourism Guidance program of the 4th semester, Political Science students from Rajamahendravaram Government Arts College conducted an extensive field study of major tourist destinations in the Konaseema region on January 22, 2025. The educational tour covered three significant locations - Antarvedi, Appanapalli, and Adurru - offering students practical insights into cultural, religious, and historical tourism.

## ANTHARVEDI

The first destination was the sacred Varaha Lakshmi Narasimha Swamy Temple at Antharvedi, a renowned pilgrimage site. Students studied the temple's architectural features and religious significance. The group then experienced the unique geographical phenomenon where the Godavari River merges with the Bay of Bengal, taking a boat ride to observe this natural wonder. The beach exploration provided additional understanding of coastal tourism potential.















# APPANAPALLI

Appanapalli village, students examined the ancient Sri Sri Bala Balaji Venkateswara Swamy Temple, analyzing its historical importance. A special attraction was the self-manifested (Swayambhu) deity housed within a coconut shell, demonstrating the region's unique religious traditions and their tourism appeal.



## ADURRU VISIT

The tour included Adurru's ancient Buddhist stupas, where students learned about the region's Buddhist heritage. This segment provided valuable insights into archaeological tourism and the preservation of historical monuments.





**Educational Outcome**

The field visit successfully achieved multiple learning objectives. Students gained practical knowledge about tourism infrastructure, cultural heritage management, and sustainable tourism practices. The experience enhanced their understanding of the interplay between religious traditions, historical preservation, and tourism development.

**Skill development**

Beyond academic learning, the tour fostered essential soft skills among participants. Students developed teamwork capabilities through group activities, demonstrated leadership during site explorations, and strengthened their ethical understanding of responsible tourism practices.

**Faculty involvement**

The program was led by Dr. P. Babji, Head of Political Science Department, along with other faculty members including Dr. K. Seetha Mahalakshmi and Syed Fara Yshroon. Their guidance ensured the academic rigor of the field study while maintaining student safety and engagement.

**Student feedback**

Participants enthusiastically reported the trip's educational value, particularly appreciating the hands-on learning experience. Many highlighted the boat ride at the river confluence and the temple visits as memorable highlights that brought their classroom studies to life.

## Conclusion:

This study tour effectively bridged theoretical knowledge with practical exposure, providing students with comprehensive understanding of tourism sector dynamics. The success of this initiative underscores the importance of such field visits in tourism education, offering a model for future academic excursions. The department plans to organize similar educational tours to enhance student learning experiences.



ఈనాడు
తూర్పుగోదావరి
గురువారం జనవరి 23, 2025 5

# పర్యాటక రంగంపై అవగాహన

ఏ.వి.ఏ రోడ్డు, న్యూస్ **టుడే:** రాజమహేంద్రవరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యాటక రంగంపై సమగ్ర అవగాహన క్షేత్ర స్థాయి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నాలుగో సెమిస్టర్‌లోని టూరిజం గైడెన్స్ పేపర్ చేస్తున్న రాజనీతి శాస్త్ర విద్యార్థులు బుధవారం డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అప్పన్నపల్లి, ఆదుర్రు, అంతర్వేది ప్రాంతాలను సందర్శించారు. తొలుత అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకొని, అన్నాచెల్లెళ్ల కట్ట (సముద్రంలో నది కలిసే ప్రాంతం)ను పడవలోను, సముద్ర తీరాన్ని వీక్షించారు. అనంతరం మామిడికుదురు మండలం అప్పన్నపల్లిలోని బాలబాలాజీ ఆలయం, ఆదుర్రులోని ప్రాచీన బౌద్ధ స్తూపాలను సందర్శించారు. ఈ పర్యటనలో విద్యార్థులతోపాటుగా కళాశాల రాజనీతి శాస్త్ర ఆధ్యాపకులు బాబ్జి, డా.సీతామహాలక్ష్మి, సయ్యద్ షరా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అంతర్వేది ఆలయంలో విద్యార్థులు, అధ్యాపకుల బృందం

సాక్షి
తూర్పుగోదావరి

గురువారం । 23 । జనవరి । 2025

# పర్యాటక రంగంపై సమగ్ర అవగాహన

కంబాలచెరువు: స్థానిక ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల పర్యాటక కేంద్రాల సందర్శన విజయవంతమైందని, పర్యాటక రంగంపై సమగ్ర అవగాహన పెంపొందించుకున్నామని విద్యార్థులు తెలిపారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన భాగంగా 4వ సెమిస్టర్‌లోని టూరిజం గైడెన్స్ పేపర్ చేస్తున్న రాజనీతి శాస్త్ర విద్యార్థులు కోనసీమలోని ప్రధాన పర్యాటక కేంద్రాలైన అంతర్వేది, అప్పనపల్లి, అదుర్రు తదితర ప్రాంతాలను బుధవారం సందర్శించారు. అంతర్వేది వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అన్నాచెల్లెలు కట్ట గోదావరి–సముద్రం కలిసే ప్రదేశం పడవలో ప్రయాణించి వీక్షించారు. అదేవిధంగా సముద్ర తీరాన్ని సందర్శించారు. అక్కడి నుంచి అప్పన్నపల్లిలో బాల బాలాజీ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆదుర్రులోని ప్రాచీన బౌద్ధ స్తూపాలను చూశారు. ఈ పర్యటన ఉద్దేశించి విద్యార్థులు మాట్లాడుతూ చరిత్ర కలిగిన పురాతన ఆలయాలను సందర్శించడంతో పాటు సముద్రంలో పడవ యాత్ర చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో సహకార భావం, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఆయా ప్రాంతాలను సందర్శించినట్టు చెప్పారు. కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు బాబ్జి, డాక్టర్ కె.సీతా మహాలక్ష్మి, సయ్యద్ ఫరా ఎశ్రూన్, కేపీబీఎల్ సరోజ, సీహెచ్ రామారావు, ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




**పర్యాటక కేంద్రాల సందర్శనకు వెళ్లిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు**